చివరి ఆయకట్టుకు నీళ్లు అందించేందుకు కృషి

● నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

మాడ్గులపల్లి, ఆగస్టు 30 : మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు వరద కాల్వ ద్వారా నాలుగైదు రోజుల్లో నీటిని అందించేందుకు కృషి చేస్తానని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసిందన్నారు. అందు లో భాగంగానే ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిందని, రైతు భరోసా నిధులను కూడా వేస్తుందన్నారు. అలాగే దాచేపల్లి గోవర్ధన్ అనే వ్యక్తి మాడ్గులపల్లిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి పారిపోయాడని తన వద్ద ప్రజలు ఆవేదన వ్యక్తం చేయడంతో వెంటనే పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తానని అన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలని 2న ధర్నా

మునుగోడు : మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

మునుగోడు/మిర్యాలగూడ, ఆగస్టు 30: కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టాలని సెప్టెంబర్ 2న సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం మునుగోడు, మిర్యాలగూడల్లో నిర్వహించిన ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి పూర్తి స్థాయిలో మెజార్టీ రాకపోయినప్పటికీ సంపన్న వర్గాలకే మేలు జరిగే విధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. సమావేశంలో ఎన్.సతీశ్‌కుమార్,బొల్గూరి నర్సింహ, గురజ రామచంద్రం, ఆర్.అంజయ్యచారి, చాపల శ్రీను, పల్లె శేఖర్, ఈ.భిక్షంరెడ్డి సల్వరాజు రామలింగయ్య పాల్గొన్నారు. మిర్యాలగూడలో సీపీఐ నాయకుడు ఎండీ.సయ్యద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ధీరావత్ లింగా నాయక్, రామలింగం, వెంకన్న పాల్గొన్నారు.

బెల్లి యాదయ్యకు ఉదారి నాగదాసు పురస్కారం

డాక్టర్ బెల్లి యదయ్య

నకిరేకల్, ఆగస్టు 30 : 2024 సంవత్సరానికి ప్రఖ్యాత తత్వకవి ఉదారి నాగదాసు స్మారక కవితా అవార్డు ప్రముఖ కవి డాక్టర్ బెల్లి యాదయ్యకు ప్రకటించారు. తెలుగు కవుల్లో ప్రతి ఏటా ఒకరిని ఎంపిక చేసి ఇచ్చే ఈ అవార్డుకు ప్రముఖ కవి, అసోసియేట్ ప్రొఫెసర్, నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ బెల్లి యాదయ్యను ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఉదారి నారాయణ తెలిపారు. సెప్టెంబర్ 15న ఆదిలాబాద్‌లో అవార్డుతో పాటు రూ.5 వేలు నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. డాక్టర్ యాదయ్యకు ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంజీ యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, అధ్యాపకులు, కవులు, రచయితలు అభినందనలు తెలిపారు.

రుణమాఫీ కాని రైతులు ఆందోళ న చెందొద్దు

● డీఏఓ శ్రవణ్‌కుమార్

చిట్యాల: గుండ్రాంపల్లిలో సర్వే వివరాలను పరిశీలిస్తున్న డీఏఓ శ్రావణ్ కుమార్

తిప్పర్తి/ చిట్యాల ,ఆగస్టు 30 : రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డీఏఓ శ్రవణ్ కుమార్ సూచించారు. తిప్పర్తి రైతువేదికలో, చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో శుక్రవారం రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల వివరాల సేకరణను ఆయన పరిశీలించి మాట్లాడారు. రుణమాఫీ కాని రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని అన్నారు. తెల్లరేషన్ కార్డు లేనివారికి ఇంటింటికీ అధికారులు సర్వే నిర్వహించి అర్హులకు రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. రైతుల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. పంట రుణం ఉన్న రైతు ఇంటిని సందర్శించి రైతు వెల్లడించే కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ సన్నీ రాజు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు. చిట్యాల లో ఏఓ గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ నిర్ధారణ సర్వే

చందంపేట(నేరేడుగొమ్ము): పంట రుణమాఫీ పొందని రైతుల వివరాలు నమోదుకు నేరేడుగొమ్ము మండలంలోని కొత్తపల్లి గ్రామంలో చేపట్టిన సర్వేను ఏడీఏ శ్రీలక్ష్మి శుక్రవారం పర్యవేక్షించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. ఆమె వెంట ఏఈఓలు వెంకటేశ్, భరత్ పాల్గొన్నారు.

సాగర్‌కు తగ్గని వరద

నందికొండ, ఆగస్టు 30 : నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద తగ్గకపోవడంతో డ్యాం 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదలను కొనసాగిస్తున్నారు. డ్యామ్ 8 క్రస్ట్ గేట్లను 10 అడుగులు, 18 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,62,430 క్యూసెక్కుల నీటిని స్పిల్‌వే మీదుగా దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుంచి క్రస్ట్, జలవిద్యుత్ కేంద్రాలు, కాల్వల ద్వారా 3,11,347 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉండగా అదే స్థాయిలో ఇన్‌ఫ్లో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వచ్చి చేరుతుంది. నాగార్జునసాగర్ డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులకు 589.00(309.0570 టీఎంసీలు) అడుగుల మేర నీరు నిల్వ ఉంది. డ్యాం పూర్తి స్థాయిలో నీటితో నిండి జలకళను సంతరించుకుంది. క్రస్ట్ గేట్లు పోను ఎడమ కాల్వ ద్వారా 8,280 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 9,533 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,704 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుంది.

కస్టం మిల్లింగ్ రైస్ లక్ష్యం పూర్తి చేయాలి

● కలెక్టర్ నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం జిల్లాలోని రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిల్లర్లు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే సీఎంఆర్ లక్ష్యం పూర్తి అవుతుందన్నారు. డెలివరీ విషయంలో మిల్లర్లు భాధ్యతగా పనిచేయాలన్నారు. సెప్టెంబర్ 30లోగా గత వానకాలం, యాసంగికి సంబంధించిన సీఎంఆర్ డెలివరీ రైస్ మిల్లర్లు పూర్తి చేసి తీరాలని ఆదేశించారు. అలాగే 2022-23 సంవత్సరానికి సంబంధించిన వేలం ధాన్యాన్ని సైతం టెండర్లు పొందిన మిల్లర్లు వెంటనే పూర్తి చేయాల్సిన ఈ విషయంపై బుధవారం సమావేశం ఉంటుందన్నారు. రానున్న సీజన్‌లో ధాన్యం సేకరణలో ఎదురయ్యే ఇబ్బందులు పరిష్కరించేందుకు సలహాలు, సూచనలకు అందజేయాలని కలెక్టర్ కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ సీజన్ ధాన్యాన్ని అదే సీజన్‌లో సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా క్వాలిటీ కంట్రోల్ ఏజీఎం డాక్టర్ రాఘవేంద్ర సింగ్, ఎఫ్‌సీఐ మేనేజర్ శ్రీనివాస్‌రావు, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, నల్లగొండ కార్యదర్శి భద్రాద్రి, మిర్యాలగూడ కార్యదర్శి బాబీ, పౌరసరఫరాల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

● అడిషనల్ ఎస్పీ శ్రీరాములునాయక్

వేములపల్లిలో రహదారిని పరిశీలిస్తున్న ఏఎస్పీ శ్రీరాములునాయక్

మిర్యాలగూడ(వేములపల్లి), ఆగస్టు 30: వేములపల్లిలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీరాములునాయక్ తెలిపారు. మండలంలోని అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు శుక్రవారం గతంలో రహదారిపై రోడ్డు ప్రమాదాలు సంభవించిన బుగ్గబావిగూడెం, వేములపల్లి, శెట్టిపాలెం ఎక్స్‌రోడ్డు, అన్నపరెడ్డిగూడెం ఎక్స్ రోడ్డు ప్రదేశాలను నామ్ అధికారులు, పోలీసులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆయన అధికారులకు తగు సలహాలు, సూచనలు చేశారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవన్నారు. ఆయన వెంట డీటీఆర్‌బీ అధికారి అంజయ్య, నామ్ అధికారులు షాహిదుల్లా, ఎస్ఐ విజయ్‌కుమార్ ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి: డీఎస్పీ

మిర్యాలగూడ: మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, ఆగస్టు 30: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ ఉత్సవాలు నిర్వహించే ఉత్సవ కమిటీలు ముందుగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఏరోజు చేసేది కూడా పోలీసు శాఖకు ముందస్తుగా తెలుపాలన్నారు. టూటౌన్ సీఐ నాగార్జున, వన్ టౌన్ సీఐ కరుణాకర్, పాల్గొన్నారు.

n త్రిపురారం : ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని త్రిపురారం ఎస్ఐ వై.ప్రసాద్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వినాయకచవితికి మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, డీజేలకు అనుమతి లేదన్నారు. కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దైద శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయిని నిర్మూలించాలని ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న మహిళ సమాఖ్య నాయకులు

మాడ్గులపల్లి, ఆగస్టు 30: గంజాయిని నిర్మూలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో మహిళా సమా ఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ డీపీఎం రామలింగయ్య మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసై తమ భవిష్యత్తును పాడుచేసు కుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం చంద్రశేఖర్, మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, నాగయ్య, సైదులు, స్వాగత్‌రావు, పాల్గొన్నారు.

శాకంబరీ అలంకరణలో దుర్గమ్మ

శాకంబరీ అలంకరణలో అమ్మవారు

రామగిరి, ఆగస్టు 30: నల్లగొండలోని పాతబస్తీ బ్రహ్మంగారి గుట్టపై ఉన్న కనకదుర్గ ఆలయంలోని అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించి శాకంబరి దేవిగా దర్శనం కల్పించారు.

వరలక్ష్మి పూజలు

శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా స్థానిక నల్లగొండలో వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం వాయినాలు సమర్పించారు. కార్యక్రమంలో నిర్మలమ్మ, వాణి, అనురాధ ,సుజాత, రచన, భార్గవి, మమత, రజిత ,లక్ష్మి, వెంకటరమణ గౌడ్, తేలుకుంట్ల శ్రీనివాసులు, ఆలంపల్లి శేఖర్ పాల్గొన్నారు.

అమ్మవారికి క్షీరాభిషేకం

నల్లగొండలో పూజలు చేస్తున్న మహిళలు

చిట్యాల : చిట్యాలలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి 108 లీటర్ల ఆవు పాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అర్చకుడు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో ఆవు పాలను క్షీరాభిషేకం కోసం వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు, అధికారి అంబటి నాగిరెడ్డి, సభ్యులు బుద్ధ విమల, వనమా నిఖిల్‌కుమార్, గంజి వెంకటేశం, రుద్రారపు లింగ య్య, కౌన్సిలర్లు పందిరి గీత, బెల్లి సత్తయ్య, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరటుపల్లి హన్మంతు పాల్గొన్నారు.

ట్రైనీ కానిస్టేబుల్ ఆత్మహత్య

ఆంజనేయులు(ఫైల్)

చింతపల్లి, ఆగస్టు 30 : మానసిక స్థితి బాగులేక ట్రైనీ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. చింతపల్లి గ్రామానికి చెందిన పాలకూర ఆంజనేయులు(30) హైదరాబాద్‌లో గోషామహాల్ పోలీసు శిక్షణ కేంద్రంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా శిక్షణ పొందుతున్నాడు. కృష్ణాష్టమి సెలవులు కావడంతో ఆదివారం రాత్రి స్వగ్రామం చింతపల్లికి వచ్చాడు. సోమవారం ఉదయం లేచి స్నానం చేసి వస్తానని పొలం వద్ద ఉన్న బావి వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి చూడగా, గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్నాడు. వెంటనే మాల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రితో చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆంజనేయులు శుక్రవారం మృతి చెందాడు. కొంత కాలంగా మానసిక స్థితి బాగులేక ఇబ్బంది పడుతున్నాడని కు టుంబ సభ్యులు తెలిపారు. ఆంజనేయులు మృతిపై తమకు అనుమానం లేదని మృతుడి తండ్రి సత్తయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

2న హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

నకిరేకల్, ఆగస్టు 30 : ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్స్ బాలుర హ్యాండ్ బాల్ జట్ల ఎంపిక సెప్టెంబర్ 2న మండలంలోని మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 01-01-2009 తర్వాత పుట్టిన వారై ఉండాలని పేర్కొన్నారు. ఈ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 14 నుంచి 16 వరకు వరంగల్ జిల్లా కేంద్రంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 38వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాలుర హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని వారు తెలిపారు.నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఎంపిక కు వచ్చే క్రీడాకారులు తమ ఆధార్‌కార్డును, బోనఫైడ్ సర్టిఫికెట్లు వెంట తీసుకుని రావాలని సూచించారు.

తిరుపతిలో రోడ్డు ప్రమాదం

● మిర్యాలగూడ యువకుడికి గాయాలు

మిర్యాలగూడ, ఆగస్టు 30: తిరుపతి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడకు చెందిన యువకుడికి గాయాలయ్యాయి. మాట్లాడలేని స్థితిలో ఉన్న ఆ యువకుడు తన పేరు భరత్, మిర్యాలగూడ అని మాత్రమే తెలిపారని పోలీసులు పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు తెలుపడంతో వన్‌టౌన్ సీఐ కరుణాకర్ గాయపడిన యువకుడి ఆచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. భరత్‌ను గుర్తుపట్టిన వారు ఎవరైనా ఉంటే వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సమాచా రం అందించాలని సీఐ కరుణాకర్ తెలిపారు.

గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ, ఆగస్టు 30: బీసీ గురుకులాల్లో విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బీసీ గురుకుల సొసైటీ సెక్రటరీ సైదులుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలు అద్దె భవనంలో నడుస్తుండడంతో విద్యార్థులు ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భోజనాన్ని నాణ్యతతో అందించకపోవడంతో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మురళీయాదవ్, నాగరాజు, వెంకటేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు నల్లగొండలో మినీ జాబ్ మేళా

నల్లగొండ రూరల్,ఆగస్టు 30 : జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్.మాధవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ చదివి, 18 నుంచి 35 ఏండ్లు గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు బయోడేటా, ఒరిజనల్ ధ్రువీకరణ పత్రాలు తీసుకొని నేరుగా ఉపాధి కల్పన కార్యాలయానికి హాజరు కావాలని కోరారు. ఎంపికైన వారికి నెలకు రూ. 10 నుంచి రూ.25 వేల వరకు వేతనం లభిస్తుందని వివరించారు. ఇతర వివరాలకు 7893420435తను సంప్రదించాలని పేర్కొన్నారు.

బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్‌యాదవ్

మిర్యాలగూడటౌన్, ఆగస్టు 30 : బీజేపీ మిర్యాలగూడ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పెద్దబోయిన వెంకటేశ్ యాదవ్ నియమితులయ్యారు. ఈసందర్భంగా శుక్రవారం వెంకటేశ్ మాట్లాడుతూ నాఎన్నికకు సహకరించిన పార్టీ పట్టణాధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతపాక సాంబయ్య ,రేపాల పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసరావు, కనపర్తి సత్యప్రసాద్, బంటు సైదులు, దళితమోర్చా నాయకులు ఉబ్బపల్లి నాగరాజు, రాజశేఖర్ నాయక్, మండల సోములు తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటమైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

నిడమనూరు, ఆగస్టు 30 :మండల పరిధిలోని ఇండ్లకోటయ్య గూడెం శివారులో గల కోటమైసమ్మ ఆలయ హుండీలను శనివారం తెరవనున్నట్లు ఆలయ ఈఓ సిరికొండ నవీన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు దేవాదాయ ధర్మదాయ శాఖ పర్యవేక్షణాధికారి సమక్షంలో సిబ్బంది లెక్కించనున్నట్లు పేర్కొన్నారు. సిబ్బంది, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నిరు పేదలకు వరం సీఎం సహాయ నిధి

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

● ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం, ఆగస్టు 30: సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రైతు వేదికలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు రూ.11,21,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందించారు. బడుగు, బలహీనవర్గాలు ఆపదలో ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా పనిచేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అనుముల శ్యాం సుందర్‌రెడ్డి, బైరం కృష్ణ, చింతకాయల యాదయ్య, వెంకట్‌రెడ్డి, గగ్గనపల్లి వనజతో పాటు బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సన్మానం

పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

రామగిరి, ఆగస్టు 30 : ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం తన కార్యాలయంలో సన్మానించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిఓ హెడ్ కానిస్టేబుల్ బసవయ్య, రంజిత్‌సింగ్, పాలన విభాగంలో సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ అలీ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీరికి అందాల్సిన బెనిఫిట్స్ త్వరగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

పదోన్నతి

జిల్లాలోని పనిచేస్తున్న ఇద్దరు మహిళా హెడ్ కానిస్టేబుళ్లను గోపమ్మ , ఉమారాణికి ఏఎస్ఐలుగా, కానిస్టేబుల్ సురేశ్ కు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించారు. వీరికి ఎస్పీ స్టార్, పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు నాయక్, ఎస్బీ డీఎస్పీ రమేశ్, ఏఓ శ్రీనివాసులు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య ఉన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : డీఎంహెచ్‌ఓ

ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి శ్రీనివాస్

మిర్యాలగూడ, ఆగస్టు 30: ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని బంగారుగడ్డ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం ఆయన సందర్శించి ప్రతిరోజు ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఇటీవల ఎక్కువగా సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఆసుపత్రికి వస్తున్న వారికి రక్తపరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేసిన తరువాత మందులు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పుడు వస్తున్న సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రజల